కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం

పెంచలకోన(రాపూరు),ఏప్రిల్22 ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఇఒ జనార్ధన్ రెడ్డి,సిబ్బంది పి.లక్ష్మీనారాయణ,సారధి తదితర సిబ్బంది వర్యవేక్షించారు.స్వామి వారు పూజా ఏర్పాటు స్వామి వారి కళ్యాణం నిర్వహణ,ఊంజల్ సేవా తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి, వేదపండితులు త్రినాధ్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త కావలి సమీపంలోని హెరిటేజ్ పాల డెయిరీ వద్ద శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోటార్‌సైకిలిస్ట్ ఒట్టూరు సుధీర్‌బాబు మృతి చెందాడు. వివరాలు ఇలావున్నాయి. బోగోలు మండలం ముంగమూరు గ్రామానికి చెందిన ఒట్టూరు సుధీర్‌బాబు కావలి ముసునూరు రామ్‌నగర్‌లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. దీనికోసం రోజు మోటార్‌బైక్ మీద ముంగమూరు నుంచి ముసునూరుకు రాకపోకలు సాగిస్తున్నాడు. ఇటువంటి పరిస్థితులలో ఈ రోజు కావలి నుంచి నెల్లూరుకు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే సుధీర్‌బాబు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ వెంకట్రావు సంఘటన ప్రదేశానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

ఉలవపాడు,ఏప్రిల్22,ప్రభాతవార్త మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలో నాగరాజుకుంట వద్ద జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శనివారం నెల్లూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంచాలకులు డి.వెంకట్రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ఆయన మాట్లాడుతూ సమయపాల పాటించి ప్రతి ఒక్కరు కనీసం నాలుగు గంటలు పనిచేస్తే రోజులు రూ.272 వేతనం వస్తుందని ఐదు కిలోమీటర్ల దూరంలో పని చేస్తే మరో 21రూ కలుస్తుందని తెలిపారు.పని జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు నీడ,నీరు,మందులు మరియు ఓఆర ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు క్లస్టర్ ఏపీవివి.సంజీవరావు,ఏపీఓ వెంకటేశ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సు కోసం ప్రార్ధనలు

నెల్లూరు ఏప్రిల్ 22, ప్రభాతవార్త-వైద్యం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక దైవ ప్రార్థనలు చేశామని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్. అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని హరనాథపురంలో ఉన్న బిస్మిల్లా మస్జిద్‌లో అబ్దుల్‌అజీజ్ నమాజ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ రంజాన్ పండుగనాడు మన కుటుంబం మొత్తం ఇంట్లో ఎంత ఖర్చు అవుతుందో అంత మొత్తాన్ని మరో పేద కుటుంబాలకి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇస్లాం ఒక వసుదైక కుటుంబమని, ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరి బాధలు తొలగి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో అందరి బిడ్డల భవిష్యత్తు బాగుండాలని ప్రార్థనలు చేశామని ఆయన తెలిపారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే రాజులకు మంచి గుణాలు,లక్షణాలు, సేవ చేయాలన్న బుద్ధి కలగాలని కూడా ప్రార్థనలు చేశామని అబ్దుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

చేజర్ల,ఏప్రిల్22ప్రభాతవార్త: మండల కేంద్రమైన చేజర్లలో విద్యుత్ తీగలు ఒకదానికి ఒకటి రాసుకోవడం వలన మంటలు ఏర్పడి వరిగడ్డ ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన శనివారంమధ్యాహ్నం జరిగింది . శుక్రవారం కూడా ఓ వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం కావడంతో గ్రామస్తులంతా భయాందోళనకు గరయ్యారు. బస్టాండు సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు గాలికి కిందకి వేలాడుతుండడంతో వరిగడ్డి ట్రాక్టర్ విద్యుత్ తీగలు తగలడం వలన ఒకదానికి ఒకటి రాసుకొని మంటలు వ్యాపించాయి . ఈమంటల్లో వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. పశువుల మేతకోసం వేలాది రూపాయలు వెచ్చించి తీసుకెళుతున్న వరిగడ్డి దగ్ధం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ట్రాక్టర్ కూడా స్వల్పంగా తగులబడింది.

తక్షణ మరమ్మత్తులు రెండురోజులపాటు వరుసగా వరిగడ్డి ట్రాక్టర్లు విద్యుత్ తీగలు రాసుకోవడం వలన దగ్ధం కావడాన్ని గుర్తించిన ఎఇ శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం తమ సిబ్బందితో కలసి మరమ్మత్తులు చేయించి విద్యుత్ తీగల ఎత్తును పెంచారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎఇ స్పందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

అల్లూరు పడమర సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికలో పాల్గొన్న ఎమ్మెల్యే

అల్లూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని పడమర వ్యవసాయ సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సొసైటీ ప్రెసిడెంట్‌గా బత్తుల భక్తవత్సలరెడ్డి, సభ్యులుగా మాధవ్, వెంకట రమణలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను అభినందిస్తూ రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేటట్లు సహాయపడాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందేలా చూడాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ అవకాశం కల్పించినందుకు నూతన కార్యవర్గం శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల వైసిపి అధ్యక్షులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కమిషనర్ ఫణికుమార్, సొసైటీ మేనేజర్ రాధయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

తుమ్మలపెంట సముద్రంలో యువకుడు గల్లంతు

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్రంలో వాయిల మహేంద్ర (18) గల్లంతయ్యాడు. శనివారం స్నేహితులతో సముద్రస్నానానికి వెళ్లాడు. అలలతాకిడికి సుడిగుండంలో చిక్కుకొని గల్లంతైనట్లు మెరైన్ పోలీసులు తెలిపారు. తుమ్మలపెంట పట్టపుపాళెంకు చెందిన వాయిల మహేంద్ర గల్లంతు కావడంతో మత్స్యకారులు ఆందోళనలో వున్నారు. మెరైన్ సిఐ సత్యనారాయణ ఆదేశాల మేరకు మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

బారాషహీద్ ఈద్గాప్రాంగణంలో రంజాన్ ప్రార్థనలు

నెల్లూరుటౌన్,ఏప్రిల్22,ప్రభాతవార్త: ముస్లింలకు అత్యంత పవిత్ర పర్వదిన పండుగైన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నెల్లూరు నగరంలోని దర్గామిట్ట బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నిర్వహించారు.నగరంలో లక్షలాది సంఖ్యలో ఉన్న ముస్లింలు దర్గ ప్రాంగణంలో రద్దీని తట్టుకునేందుకు నగరపరిదిలోని మసీదులలోసైతం ఎక్కడికక్కడ ఆప్రాంతాల ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొనేందుకు మతపెద్దలు ప్రత్యేక ప్రణాళిక చేసుకొని ఉదయం వఫజర్ నమాజ్ అయిన అనంతరం రంజాన్ ప్రత్యేకప్రార్థనలు ఆయా మసీదులలో మతగురువులు నిర్వహించారు. ఈప్రత్యేక నమాజులు శనివారం ఏఏప్రాంతాలలో ఆయా మసీదుల్లో నిర్వహించే నమాజుల సమయాలనుకూడా శుక్రవారం రాత్రే వివిద ప్రసారమాద్యాలద్వారా వెల్లడించారు.ఉదయం 6.15 నుంచి 11.15నిముషాల వరకు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.ఈసందర్భంగ ఇమామ్ సయ్యద్ అబూబకర్ అఫ్రఫి రంజాన్ ప్రత్యేక ప్రసంగాన్ని నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం చంద్రవంకను ఆదారంచేసుకొని తరిగి చంద్రవంక కనపడేవరకు ముమారు 30రోజులపాటు ముస్లింసోదరులు ఉపవాసదీక్షలు చేస్తారని ఆయన పేర్కొన్నారు.ఉపవాస దీక్షలయొక్క ముఖ్యాంసం శరీరానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడంతోపాటు ఆకలియొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని తద్వార ఆకలితో వున్నవారిని ఆదుకోవడమే అన్నారు.ఈసందర్భంగా పండుగయొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యతను తన ఉపన్యాసంలో వివరించి ప్రజలందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్‌ప్రాసస్ శాఖమంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ప్రత్యేక నమాజులలో పాల్గొని ముస్లిం సోదరులను అలింగనంచేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈసామూహిక ప్రర్థనలలో రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి,మంత్రి కాకాణితో ఈద్గాలో జరిగిన సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,టి.డి.పి నాయకులు,కోటంరెడ్డి గరిధర్‌రెడ్డి,మాజి నగర మేయర్ అబ్దుల్‌అజీజ్,తదితర నాయకులు పాల్గొన్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింసోదరులు చిన్నా,పెద్ద తారతమ్య భేదంలేకుండా ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలను తెలుపుకున్నారు. అలాగే మతాలకతీతంగ హిందు,ముస్లిం,క్రైస్తవ సోదరులు కూడా రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు.ముస్లిం సోదరులు వారివారి క్రైస్తవ,హిందూ సోదరులకు విందు ఏర్పాటుచేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

నృసింహుని బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జెసి కూర్మనాధ్

పెంచలకోన(రాపూరు), ఏప్రి ల్22ప్ర భాత వార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలకు సంబందించిన ఏర్పాట్లను శనివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ పరిశీలించారు. కోనకు వచ్చిన జెసి ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, రాపూరు సిఐ,ఎస్ఐలు బి. కోటేశ్వర రావు, కాంతి కుమార్‌లతో కలసి పరిశీలించారు. స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున వచ్చే భక్తుల క్యూలైన్‌ల ఏర్పాట్లు, కోనకు వచ్చే వాహనాల రాకపోకలకు సంబందించిన ఏర్పాట్లు, స్వామి వారి ప్రసాదం , వసతి ఏర్పాట్లు,బోజన ఏర్పాట్లు తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి భక్తునికి స్వామి వారి దర్శనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పెద్ద ఎత్తున తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అంతకు ముందు పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అలయ అర్చక స్వాములు ఆయనకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామి వారితీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

పర్యావరణ పరిరక్షణకు ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి

ముత్తుకూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణ కోసం ఆదాని కృష్ణపట్నం పోర్టు ఎనలేని కృషి చేస్తుందని ఈహెచ్ఎస్ డిపార్ట్మెంట్ హెడ్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం ప్రపంచ ఎర్త్‌డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని కృష్ణపట్నం పోర్ట్ తన ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించిందన్నారు.ఈ కార్యక్రమాలలో ఉద్యోగులచే మొక్కలు నాటడంతోపాటు సీనియర్ ఎన్విరాన్‌మెంట్ అధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఉద్గారాలను తగ్గించడానికి హరిత విప్లవం చేపట్టడం జరిగిందన్నారు.ఆదానీ కృష్ణపట్నం ఓవరేవు ఇప్పటికే డీజిల్‌తో పనిచేసే క్రేన్‌లలో ఎక్కువ భాగాన్ని విద్యుదీకరించింది మరియు పునరుత్పాదక ఇంధన వనరులలో పెట్టుబడి పెట్టింది,పవన శక్తి వనరులను ఉపయోగించి దాని విద్యుత్ వినియోగంలో ఎక్కువ భాగం శక్తినిస్తుంది.అదనంగా,పోర్టు తన కార్యకలాపాలలో మెకనైజ్డ్ కార్గో హ్యాండ్లింగ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తుంది.ఈ ప్రయత్నాలు ఆదానీ కృష్ణపట్నం పోర్టు సుస్థిరతను పెంపొందించడం మరియు పరిశుభ్రమైన పర్యావరణానికి దోహదపడటం పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో పోర్టు పార్యవరణ అధికారులు రాంబాబు, మధుసూధన్‌రావు, కంటైనర్ టెర్మినల్ హెడ వీరేంద్రబెల్వాల్, ప్రాన్సిస్, మెరైన్ హర్షవర్ధన్, హార్టికల్చర్ ఇన్‌చార్జి సలీల్ శ్రీవాస్తవ్, తన బృందం అశోక్, ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

నాగులవెలటూరులో దారి ఆక్రమణపై వివాదం

చేజర్ల, ఏప్రిల్22ప్రభాతవార్త: చేజర్ల మండలం నాగులవెలటూరులో పాఠశాల, ఆలయానికి వెళ్ళే దారిని ఆక్రమించడంపై ఇరువర్గాల మధ్య వివాదం రేగింది. నాగులవెలటూరు సచివాలయం నుంచి వెంకయ్యస్వామి ఆలయానికి వెళ్ళే దారిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని నాగులవెలటూరుకు చెందిన వైకాపా నేతలు ఆక్రమించారు. గుడి,బడికి వెళ్ళే దారి గ్రామంలోని అందరికి అవసరం. అయితే ఆదారిని ఆక్రమించడం ఎంతవరకు సబబని కొందరు గ్రామస్తులు ఆక్రమదారుడిని నిలదీశారు. అయితే మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోండి. స్థలం నాకు అవసరం ఆక్రమించుకుంటూ , ఏం చేసుకుంటారో చేసుకోండి అన్నట్లు సమాచారం. దీంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అంకమ్మమాను, వెంకయ్యస్వామి ఆశ్రమం, సచివాలయం , పాఠశాల అన్నింటికి వెళ్ళే దారిలో ఇలా ఆక్రమించడం సమంజసం కాదంటూ టిడిపి నేత వేలూరు కేశవచౌదరి , సర్పంచ్ షేక్ మస్తాన్‌లు ఆక్రమణ స్థలం వద్దకు మొదలు పెడుతున్నాడని నీఅంతు చూస్తామని బెదిరిస్తున్నాడన్నారు. ఆక్రమణదారునిపై గతంలోనే రౌడీషీటర్ నమోదై ఉందని , గతంలో కూడా మరో స్థలాన్ని ఆక్రమించి సొంత అవసరాలకు వాడుకున్నాడని , ఇప్పుడు కూడా ఆక్రమణలను ఆపకుంటే గ్రామంలో తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని , సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణదారులచెరనుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వారు కోరారు.

పొగాకు వేలం కేంద్రాల్లో ఎండు పొగాకు కొనుగోళ్ళకు అనుమతి

మర్రిపాడు,ఏప్రిల్22ప్రభాతవార్త: గతంలో ఎన్నడూ లేని విధంగా పొగాకు వేలం కేంద్రాల్లో ఎండు పొగాకు కొనుగోళ్ళకు భారత పొగాకుబోర్డు అనుమతి ఇచ్చిందని డిసిపల్లి రైతుసంఘం అధ్యక్షుడు గాలి నరసపనాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్జీనీయా పొగాకు కొనుగోళ్ళతోపాటు సూరను , ఎండుపొగాకును కూడా వేలం కేంద్రాల్లోనే కొనుగోలు జరిపించాలని సంవత్సరాల తరబడి పొగాకు రైతులు డిమాండ్ చేస్తు వస్తున్నారు. వారి డిమాండ్‌లను పరిధిలోకి తీసుకున్న పొగాకు బోర్డ్ ఈనెల 20వ తేదీ పొగాకు బోర్డ్ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ మేరకు అనుమతి ఇచ్చినట్లు నరసపనాయుడు తెలిపారు. పొగాకుబోర్డు అధికారులు, వ్యాపార ప్రతినిధులు , రైతు నాయకులతో, పొగాకు బోర్డు పాలకవర్గ సభ్యులతో పొగాకుబోర్డ్ ఇడి అద్దంకి శ్రీధర్‌బాబు సుదీర్ఘంగా సమీక్షలు జరిపి ఈ సాహసోపేత నిర్ణయానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. 2022-23ఆక్షన్ సీజన్‌లో ఎస్ఎల్ఎస్ , ఎస్డిఎస్ వేలం కేంద్రాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఒక్కో వేలం కేంద్రంలో ఈ కొనుగోళ్ళను లాంచనంగా ప్రారంభించాలని నిర్ణయించారు . ఇప్పటికే వేలం కేంద్రాల్లో సూర కొనుగోలుకు అనుమతి ఇచ్చిన పొగాకుబోర్డ్ ఎండుపొగాకును కూడా వేలం కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు పచ్చజెండా ఊపడంతో మెట్టప్రాంత పొగాకు రైతుల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రైతులు పొగాకు బోర్డ్ నిర్దేశించిన ఆదేశాల మేరకు వ్యర్థపదార్థాలకు దూరంగా నాణ్యమైన ఎండు పొగాకును జాగ్రత్తగా గ్రేడింగ్ చేసుకొని బోర్డు నిర్దేశించిన పరిణామంలో బోర్డ్ ఇచ్చిన పట్టల సహాయంతో బేళ్ళను ఏర్పాటు చేసి వేలం కేంద్రాలకు తీసుకురావాలన్నారు .భారత పొగాకు బోర్డ్ ఇడి అద్దంకి శ్రీధర్‌బాబు తీసుకున్న విప్లవాత్మకమైన, చారిత్రాత్మకమైన నిర్ణయానికి డిసిపల్లి పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు గాలినరసపనాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబుపై వైసిపి అల్లరిమూకల రాళ్ళ దాడి దారుణం

కావలి రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై వైసిపి అల్లరి మూకలు రాళ్ళ దాడి చేయడం దారుణమని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి తెలిపారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. యర్రగొండపాళెంలో జరిగిన ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమానికి వచ్చిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుపై రాళ్ల దాడి చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయించడమేనన్నారు.లోకేష్‌బాబు మాటలు మార్ఫింగ్ చేసి తప్పు చేసింది గాక చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని మంత్రి అయి వుండి కూడా వీధి రౌడీలా చొక్కా విప్పి రెచ్చగొట్టి వైసిపి అల్లరిమూకలు చేత రాళ్ళు వేయించి తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ని అమలు చేస్తావా దీనికి నువ్వు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. మీకు దమ్ము ధైర్యం వుంటే నా ఒరిజనల్ వీడియో చూపి నిరూపించండి అని లోకేష్‌బాబు సవాల్ చేశారని తెలిపారు. మీకు చేతనైతే ఆ సవాల్ స్వీకరించి నిరూపించాలని డిమాండ్ చేశారు.మీకు నిరూపించడం చేతగాక చిల్లర వేషాలు వేస్తారా, వీధి రౌడీలలాగా ప్రవర్తిస్తారా అంటూ దుయ్యబట్టారు. మీ జగన్మోహన్‌రెడ్డి దగ్గర మార్కులు వేయించుకోవడానికి మా నాయకుడుపై దాడి చేయిస్తావా ఆదిమూలపు సురేష్ నిన్ను యర్రగొండపాలెం నుంచి తరిమేసే రోజు దగ్గరలోనే వుందని హెచ్చరికలు చేశారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

కోవూరు, ఏప్రిల్ 22ప్రభాతవార్త : కోవూరులోని ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద షమీమ్ ఇమామ్ మాట్లాడుతూ ఉపవాసంలో ఆకలి దప్పలతో మనిషిని బాధించడం ఇస్లాం ఉద్దేశం కాదని, పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే ఇస్లాం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. సక్రమ మార్గంలో నడుచుకుంటూ దేవుని మంచి భక్తి విశ్వాసం కలవరికి వారి కర్మానుసారం పవిత్రమైన జీవితం ప్రసాదించబడుతుందన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, దార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అన్నారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలోనే పరమ పవిత్రమైన దివ్య కురాన్ గ్రంథం ఆవిష్కరించిందన్నారు. ఈ సందర్భంగా చముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కారనక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జుబేర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గౌస్ బాషా, ముస్లిం సోదరులు ఉన్నారు.

చంద్రబాబుపై దాడి జగన్ కుట్రలో భాగమే

నెల్లూరు ఏప్రిల్ 22, ప్రభాతవార్త-వైద్యం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా.చంద్రబాబునాయుడు ర్యాలీ నిర్వహిస్తున్న ఎర్రగొండ్లపాళెం దాడిలో చంద్రబాబుపై దాడి జరిగింది జగన్ కుట్రలో భాగమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య ఆరోపించారు. శనివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో రమణయ్య విలేఖరులతో మాట్లాడారు. రక్షణ వలయంలోని నేతలపై దాడి జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయాని ఆయన ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. అందుకు గతంలో దళితులకు ఇచ్చిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడమేనన్నారు. ఎర్రగొండ్లపాళెంలో చంద్రబాబుపై దాడికి పాల్పడేందుకు ఎంపీ ఆదిమూలపు.సురేష్ సిద్ధ పడుతున్నాడి తక్షణమే ఆయనని అరెస్టు చేసి, దాడిని అడ్డుకోవాలని డీజీపీకి స్వయంగా వర్ల.రామయ్య మేసేజ్ చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం చూస్తుంటే పోలీసులు వైసీపీకి తొత్తులుగా మారిపోయారనడంతో ఏ మాత్రం అతిశయోక్తి లేదన్నారు. అచ్చెన్న, సుబ్రమణ్యం, నెల్లూరు.నారాయణ, కావలిలో కరుణాకర్, దోమతోటి.విక్రమ్, చీరాలలో కిరణ్, మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌లాంటి ఎంతోమందిని దారుణంగా వైసీపీ నేతలు హతమార్చినా, పోలీసులు హత్య చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అవినీతికి కొమ్ము కాస్తోందని విమర్శించారు. దళితుల్లో జగన్‌పై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈనెల 24న దళిత నేతలతో అమరావతిలో జగన్ సమావేశం ఏర్పాటు చేసుకున్నాడని చెప్పారు. ఎన్ఎస్‌జీ కమెండోలపై దాడి చేసి, మరీ ప్రతిపక్షనేత చంద్రబాబు రోడ్‌షోకు నిరసనలను పోలీసులు ఏలా అనుమతించారని ప్రశ్నించారు. ఏంపీ ఆదిమూలపు.సురేష్ కావాలనే టీడీపీ నేతలను టార్గెట్ చేసుకుని వారిని హత్య చేసేందుకు కూడా వెనుకాడడం లేదని ఆయన ఆరోపించారు. జగన్ రోడ్‌షోలకు ప్రతిపక్షాల నిరసనలను అనుమతిస్తారా, జగన్ వస్తున్నాడంటే ఆయా ప్రాంతాల్లో దుకాణాలను మూసివేయడమే కాక, ఆయా ప్రాంతాలంతా పరదాలను పోలీసులే కట్టేస్తున్నారన్నారు. దళితులకు జగన్ ఎంత అన్యాయం చేసినా స్పందించని సురేష్ ఎర్రగొండ్లపాళెంలో బట్టలు విప్పి హల్‌చల్ చేయడమంటే తాడేపల్లి ప్యాలెస్ కుట్రలో భాగమేనన్నారు. దీనికి సీఎం, ప్రశాంత్‌కిశోర్, సజ్జల దీనికి బాధ్యత వహించాలన్నారు. దాడిలో సమయంలో అక్కడ ఉన్నది కొద్దిమంది దళితులు మాత్రమేనని దాడి చేసిన వారిలో ఎక్కువమంది రెడ్డి సామాజికవర్గానికి చెందినవారేనని జన్ని తెలిపారు. దాడికి పాల్పడిన వారిలో అగ్రికల్చర్ మార్కెట్ యాడ్ ఛైర్మన్ ఉడుముల.శ్రీనివాస్‌రెడ్డి, ఒంగోలు మూర్తిరెడ్డి, కొప్పర్తి.ఓబుల్‌రెడ్డి, వైసీపీ రైతు సంఘం అధ్యక్షుడు నర్రెడ్డి.శ్రీనివాసులురెడ్డి, కిరణ్‌గౌడ్, వైసీపీ మండల కన్వీనర్లు రెంటపల్లి.సుబ్బారెడ్డిలు దాడిలో పాల్గొన్నారని పేరుకి దళితులను బూచిగా చూపి వారు తప్పించుకునేందుకు చూస్తున్నారని తక్షణమే వారిని వారితోపాటు ఏంపీ ఆదిమూలపు.సురేష్‌లపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, అందులో పోలీసులను ముద్దాయిలుగా పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

చంద్రబాబుపై దాడి హేయం

నెల్లూరు ఏప్రిల్ 22, ప్రభాతవార్త-వైద్యం : వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ పాలనలో ఇప్పటికే ఐదుసార్లు చంద్రబాబునాయుడుపై దాడులు చేయడం హేయమైన చర్యని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు మండిపడ్డారు. శనివారం నగరంలోని గుప్తాపార్కు సెంటర్లో ధర్మవరం తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్‌ప్లస్ భద్రత ఉన్న చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లదాడి చేయించడం అధికార పార్టీ దౌర్జన్యానికి ఇది పరాకాష్టన్నారు. ఏపీలో శాంతి భద్రతలు ఉన్నాయో లేవో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. ఈ దాడి ప్రజాస్వామ్యం మీద, భారత రాజ్యాంగం మీద ప్రజలు నమ్మకాన్ని కోల్పోతున్నారన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఈ దాడులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని సుబ్బారావు డిమాండ్ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌ని ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు.

శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించిన వైసిపినేతలు

నంగం ఏప్రిల్ 22 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు ఈతకు వెళ్లి మరణించిన యువకుడు దిగుడు శ్రీకాంత్ కుటుంబాన్ని వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, రావుల ప్రసాద్‌గౌడ్ పరామర్శించారు.బద్వేల్‌కి చెందిన దిగుడు శ్రీకాంత్ అనే యువకుడు సెలవల కోసం అమ్మమ్మ వాళ్ళ ఊరికి తోటి స్నేహితులతో సరదాగా వచ్చి కనిగిరి రిజర్వాయర్ ప్రదాన కాలువలో దిగి ఈత రాక దురదృష్ట వశాత్తు మరణించడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంఠాబత్తినరఘునాదరెడ్డి,రావుల ప్రసాద్‌గౌడ్,గాంధీజనసంఘం గ్రామ సర్పంచ్ చందనకుమార్ వారి కుటుంసభ్యులను ఓదార్చి అంత్యక్రియలకు మృతుని కుటుంబానికి నగదు అందజేశారు. అనంతరం రఘునాదరెడ్డి మాట్లాడుతు ఈ బాధాకరమైన సంఘటన ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మరియు బద్వేల్ అర్బన్ డెవలప్‌మెంట్ చైర్ మన్ గురుమోహన్ దృష్టికి తీసుకొని వెళ్లి వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.యువకులు ఈత రాకుండా కాలువలలో దిగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన కోరారు.

బృందావనం కాలనీ వస్త్ర వ్యాపారి నివాసంలో భారీ చోరీ ఛేదించేనా

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వస్త్ర వ్యాపారి చక్కా సూరి నివాసంలో జరిగిన భారీ చోరీని పోలీసులు ఛేదించేనా అన్న అనుమానాలు కావలిని పట్టిపీడుస్తున్నాయి. ఈ నెల 16వ తేది ఈ వస్త్ర వ్యాపారి నివాసంలో దొంగలు జొరబడి దాదాపు కోటి రూపాయలు పైచిలుకు బంగారు ఆభరణాలు, నగదు అపహరించి జిల్లాలోని పోలీసులకు ఓ సవాల్ విసిరి వెళ్లారు. భద్రతావలయంలో వున్న ఈ బృందావనం కాలనీలో జరిగిన ఈ భారీ చోరీ జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా ప్రజలు భయకంపితులయ్యారు. చోరీ జరిగి నేటికి ఏడు రోజులైంది. చోరీ జరిగిన సంఘటన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డితో పాటు పోలీస్ శాఖలోని వివిధ శాఖల అధికారులు సందర్శించి పరిశీలించారు. పోలీస్ జాగిలం వచ్చింది, తిరిగింది, వెళ్లింది. క్లూస్‌టీం బృందం ఆఘమేఘాలపై వచ్చి వేలిముద్రలు సేకరించింది. అయితే ఎటువంటి ఆధారాలు లేకుండా ఎంతో చాకచక్యంగా, తెలివిగా దుండగులు చోరీ చేశారన్న విషయాన్ని పలువురు పోలీసులు చెప్పడాన్ని బట్టి తెలుస్తోంది. ఈ చోరీ ప్రొఫెషనల్ దొంగలు చేశారన్న వాదనల్ని పోలీసులు వినిపిస్తున్నారు. చోరీ చేసిన తీరును బట్టి పరిశీలిస్తే దుండగులు రెక్కీ నిర్వహించి చోరీ చేశారన్న విషయాన్ని కూడా చెబుతున్నారు. బృందావనం హౌసింగ్ కాలనీలో మెయిన్ గేటు వద్ద నిరంతరం కాపలా మనుషులు వుంటారు. రాత్రి వేళలలో ముగ్గురు, నలుగురు సెక్యూరిటీ మనుషులు కాలనీలోని ప్రతి వీధిలో విజిల్ వేస్తూ పహరా కాస్తుంటారు. రాత్రి 9 నుంచి తెల్లవారుజాము వరకు ఈ సెక్యూరిటీ నిఘా కొనసాగేది. కాలనీ ప్రాంగణం వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రాత్రి వేళలలో సెక్యూరిటీ తిష్టవేస్తుందన్న విషయం చెబుతున్నారు. ఇంత బందోబస్తు, భద్రతలు వున్న ఈ బృందావనం హౌసింగ్ కాలనీలోకి దొంగలు జొరబడి భారీ స్థాయిలో చోరీ చేసి వెళ్లిన విషయాన్ని కావలి ప్రజలు చర్చించుకోవడం విశేషం. రాత్రి వేళలలో పహరా కాస్తున్న సెక్యూరిటీ కళ్లుగప్పి ఈ దుండగులు హాయిగా రావడం, యథేచ్ఛగా కోటి రూపాయలు పైబడి చోరీ చేసి వెళ్లడం పెద్ద మిస్టరీనే. ఈ కాలనీ ప్రధాన వీధిలో మాత్రం సిసి కెమెరాల ఏర్పాటు వుంది. కాలనీ చుట్టు పెద్ద ప్రహరీ గోడ, ఈ గోడపై సోలార్ ఫెన్సింగ్ కూడా వుంది. ఇటువంటి భద్రతల నడుమ జరిగిన భారీ చోరీని పోలీసులు ఛేదించేనా అన్న అనుమానాలు కావలిని పట్టిపీడుస్తున్నాయి. ఈ కాలనీ పరిస్థితి ఇలావుంటే కావలి పట్టణంలో పోలీస్ నిఘా కొరవడిందన్న విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ వెంకట రమణ సారధ్యంలో పోలీస్ బృందాలు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే చోరీ జరిగిన రోజు నుంచి నేటి దాకా ఏదో ఒక పోలీస్ ఆఫీసర్ బృందావనం హౌసింగ్ కాలనీకి మాత్రం రావడం బాధితుడి నివాసానికి వెళ్లడం వివరాలు సేకరించి వెళ్లడం పరిపాటైంది. ఏదిఏమైనా ఈ భారీ చోరీని ఛేదించి కంటి మీద కునుకు లేకుండా కాలంగడుపుతున్న బృందావనానికి ఊరట కలిగిస్తారా అన్నది వేచిచూడాల్సి వుంది.

రాష్ట్ర బిజెపి క్రమశిక్షణా సంఘ సభ్యులకు సన్మానం



వింజమూరు, ఏప్రిల్22 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా సంఘ సభ్యులు , కామర్స్ ఇండస్ట్రీస్ జిఎస్‌సి సభ్యులు కందుకూరి సత్యనారాయణను శనివారం వింజమూరులో ఉదయగిరి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కందుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నిక కాబడిన కదిరి వెంకటరంగారావ్ పార్టీ కోసం చేస్తున్న కృషిని అభినందించారు. యువత ముందుకు వచ్చేలా రంగారావ్ సారధ్యం వహించాలన్నారు. బూత్ స్ససక్తి అభియాన్ ను పరిశీలించాలన్నారు. ఒక్కో బూత్ పరిధిలో ఒక్కో కమిటీని వేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. బిజెపి అధిష్టానం కావలి, ఉదయగిరి నియోజకవర్గాల పార్టీ బాధ్యతలను నిర్వహించాల్సిందిగా ఆదేశించడంతో విజమూరుకు వచ్చానన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేసేలా ప్రతి ఒక్కరూ రంగం సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కిరాతకంగా దాడులు చేయిస్తున్న జగన్

నెల్లూరు ఏప్రిల్ 22, ప్రభాతవార్త-వైద్యం: జగన్ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దళితులపై అతి కిరాతకంగా దాడులు చేయిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణ ధ్వజమెత్తారు. శనివా రం నగరంలోని విఆర్సీ కూడలిలో ఎర్రగొండ్లపాళెంలో జాతీయ టీడీపీ అధ్యక్షుడునారా.చంద్రబాబు నాయు డుపై దళిత ద్రోహి మంత్రి ఆదిమూల పు.సురేష్ చేయించిన రాళ్ళదాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాతంగి మాట్లాడుతూ మాస్క్ అడిగిన పాపానికి సుధాకర్‌ని, వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వరప్రసాద్‌ని, వైసీపీ చేస్తున్న దుర్మార్గాలకి సహకరించలేదని అనితరాణిని, మాస్క్ పెట్టుకోలేదన్న పాపానికి కిరణ్‌కుమార్‌ని హత్యలు చేశారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు వేలాదిమంది హత్యలకు కారణమైన వైసీపీ నేతలకు ఏమి చూసి మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు. దళితుల పక్షపాతైన చంద్రబాబునాయుడుకే దళితుల మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రంలో దళితులందరూ చంద్రబాబునాయుడుకి అండగా ఉంటామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుని సీఎంని చేసేదాకా ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఇకపై చంద్రబాబు మీద దాడులకి ఏవరైనా తెగబడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శైలేంద్రబాబు, పూడి.ఆనంద్‌బాబు, అరవ.కిషోర్, అరవ.బాబు, బత్తల.రాము, కలిశెట్టి. మహేంద్రబాబు, దారా.మల్లి, పెంచలయ్య, నవీన్, బాలు, కాబా.భాస్కర్, ఎంసి.సుబ్రమణ్యం, శేషు, డానీ, బొప్పల.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కావలి పట్టణంలోని శివరామసుబ్బయ్య కాలనీ, ఉదయగిరి బ్రిడ్జి సమీపంలో వున్న నిరుపేదలకు కావలి సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కావలి పట్టణ కచ్చేరిమిట్ట నివాసి అళహరి రామయ్య, అళహరి రంగనాయకమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రామకృష్ణ పేదలకు ఆహార పొట్లాలు అందజేశారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొని ఆహార పొట్లాలు అందజేశారు.

వింజమూరులో పవిత్ర రంజాన్‌వేడుకలు

వింజమూరు, ఏప్రిల్22ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ సందర్భంగా శనివారం వింజమూరు మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. స్థానిక బంగ్లాసెంటర్‌లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులందరూ ఉపవాస దీక్షలు ముగించుకొని ఉదయాన్నే ఈద్గాకు చేరుకున్నారు. వస్తాదుల పర్యవేక్షణలో అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పరమత సహనం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తి అందరిలో నింపాలని , మానవాళి ఇథాన్ని ఆకాంక్షించే అల్లాకు ఉపదేశించిన పవిత్రమైన రంజాన్ ఉద్దేశమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థనలు, వారు చేసే ఉపవాస దీక్షలతో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తాయన్నారు. నియమనిష్టలతో ప్రతినిత్యం ప్రార్థనలు , కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన వారు అల్లా కృపకు పాత్రులవుతారని దీవించారు. సొంతలాభం కొంత మానుకొని పొరుగువారికి తోడ్పడాలనే బోధనలతో మహ్మద్ ప్రవక్త మానవాళికి మార్గనిర్దేశం చేసిన మహత్తర పండుగే రంజాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నడిమూరు, గంగమిట్ట, వైశ్యాబజార్, సుజాతనగర్, బిసికాలనీ , భట్టువారిపాళెం , ఊటుకూరుల్లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకొనకుండా ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు కలిగిరి సిఐ సాంబశివరావ్, స్థానిక ఎస్ఐ వై.రంగనాథ్‌గౌడ్‌లు చర్యలు చేపట్టారు.

అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం నేడు

వింజమూరు, ఏప్రిల్22ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో పేదల మనసెరిగిన మనిషి ,ఆకలి ని గుర్తించిన వ్యక్తి పరబ్రహ్మస్వరూపమైన అన్నాన్ని పేదలకు అందించే ఉద్దేశంతో వింజమూరు మండల కేంద్రంగా ఆదివారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ న క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ సిద్ధం చేశారు. స్థానిక వీఆర్ ఫంక్షన్‌ప్లాజా ఎదురుగా షడ్రుచుల సమ్మేళనంతో కూడిన భోజన వసతులతో క్యాంటీన్‌ను తెలుగుదేశంపార్టీ అతిరథ మహారథుల సమక్షంలో కాకర్ల సురేష్ తన అమ్మతహస్తాలతో ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. వింజమూరు మండల కేంద్రమైన 12పంచాయతీల ప్రజలు పనులకోసం వింజమూరు వచ్చినవారికి నామమాత్రపు ఖర్చుతో అందించేందుకు ముందుకు వచ్చిన సేవా తత్పరుడు కాకర్ల సురేష్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మండల కేంద్రంగా ట్రస్ట్ ఏర్పాటు చేసి ఇప్పటికే కనీ వినీ ఎరుగని రీతిలో విశేషంగా ప్రజా సేవా కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గంలోని 8మండలాలకు అందిస్తున్నారు. ఇటీవల ఆరోగ్యసంజీవి రథాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ప్రారంభించి నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు ఆరోగ్య రథాన్ని పంపి ఆరోగ్య సేవలు అందించేందుకు రంగం సిద్ధం చేశారు. పేదలకు విద్య, వైద్య, ఆరోగ్యం , రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు అందిస్తూ, యువతకు ఉపాది కల్పించేందుకు డ్రైవింగ్ శిక్షణ, మహిళలకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్ కోర్సులను అందిస్తూ ఈప్రాంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేందుకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఈప్రాంత ప్రజలు ఫిదా అవుతున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ముత్తుకూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముత్తుకూరుఎస్సై శివకృష్ణారెడ్డి అన్నారు.శనివారం మండలంలో ని రిలయన్స్ రోడ్డులో వాహనాలు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్ య ం సేవించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.ప్రతి వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్,పత్రాలు పొందుపరుచుకోవాలని ఆయనఅన్నారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లు మీదకు పంపిస్తున్నారని ఒకవేళ ఎవరైనా దొరికితే వాహనం సీజ్‌చేసి తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

వైసిపి నేత కుందుర్తి శ్రీనివాసులకు సత్కారం

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: కావలి మెప్మా కార్యాలయంలో వైసిపి నేత, మాలమహానాడు ప్రముఖ నేత కుందుర్తి శ్రీనివాసులును శనివారం ఘనంగా సత్కరించారు. మెప్మా అధికారి భారతి, మెప్మా సిఇవో కొండయ్య, పొదుపు మహిళలు కుందుర్తిని దుశ్శాలువతో సత్కరించి మెమోంటోను అందజేశారు. మెప్మా పొదుపు మహిళలకు చేదోడువాదోడుగా వుంటున్న కుందుర్తిని సత్కరించడం ఎంతో ఆనందంగా వుందని ఈ అధికారులు తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

చేజర్ల,ఏప్రిల్22ప్రభాతవార్త: మండలం లో శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు . నెలరోజులపాటు ఉపవాసాలుండి శనివారం ఉపవాస దీక్షను విరమించి పండుగ చేసుకున్నారు .పవిత్ర రంజాన్‌నెలలో ఒక్కరోజు ఉపవాసం ఉండడం వలన ఎంతో పుణ్యం కలుగుతుందని అలాంటిది రంజాన్ నెల అంతా ఉపవాసం ఉండడం వలన ఎంతో మేలు కలుగుతుందని మౌలానా వివరించారు. మహ్మద్ ప్రవక్త తెలిపిన విధంగా జీవితాన్ని పాటించిన ప్రతి ఒక్కరూ పరలోకంలో సుఖంగా ఉంటారన్నారు. అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపుపకున్నారు. ఆదూరుపల్లి చిత్తలూరు, బోడిపాడు, చేజర్ల, మడపల్లి , యనమదల , నాగులవెలటూరు , కాకివాయి, తూర్పుకంభంపాడు, తిమ్మాయపాళెం, ఉలవపల్లి, పాడేరు, గొల్లపల్లి , పెరుమాళ్ళపాడు, పుట్టుపల్లి, రెడ్డివారికండ్రిక, పెళ్ళేరు, మాముడూరు, పాతపాడు , వావిలేరు, ఏటూరు గ్రామాల్లో ముస్లిం సోదరులంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పండుగను జరుపుకున్నారు. హిందూ ముస్లిం సోదరులంతా కలసి పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని పండుగ వేడుకలు జరుపుకున్నారు.

అత్యంత భక్తిశ్రద్ధల నడుమ రంజాన్ వేడుకలు

బుచ్చి ఏప్రిల్ 22, ప్రభాతవార్త రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని ఖాజనగర్‌లోని మసీదు వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.గత 29 రోజుల నుండి ఉపవాసాలు ఉండి నెల వంకను చూసి శనివారం రంజాన్ పండుగను నిర్వహించారు. రంజాన్ పండుగ అంటే ప్రేమ,మానవత్వం, త్యాగం, దాతృత్వానికి ప్రతీకగా మత పెద్దలు అభివర్ణించారు. ముస్లింలు తోటి సోదర ముస్లింలను ఆలింగనం చేసుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబక్ష, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ వైస్ చైర్మన్ షేక్ షాహుల్ ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బచ్చాభాయి,సర్దార్‌భాయి,కౌన్సిలర్ రహమత్,పఠాన్ మహబూభాషా పలువురు నాయకులు ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొని దానధర్మాలు చేసుకున్నారు. కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఈద్గా వద్ద పెద్దఎత్తున రంజాన పర్వదినం పురస్కరించుకొని ప్రార్థనలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

బిట్రగుంట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బోగోలు మండలంలో శనివారం భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్నారు. నెల రోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం నెలవంక దర్శనం కావడంతో దీక్షలు మాని పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీల్లోని మసీదులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా మైదానంలో కూడా జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో వారు పాల్గొన్నారు. రంజాన్ నిర్వహించుకున్న ముస్లింలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

జలదంకిలో ఘనంగా రంజాన్ వేడుకలు

జలదంకి,ఏప్రిల్22,ప్రభాతవార్త:పవిత్ర రంజాన్ వేడుకలను శనివారం జలదంకి మండలంలో ముస్లిం సోదరులు ఘనంగ జరుపుకున్నారు.ఈద్,ఉల్,పితర్ సందర్భంగ ఆయా గ్రామాలలోని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిమ్‌లు బంధు మిత్రులతో కలసి ఆనందోత్సహాలతో జరుపుకున్నారు.ఉదయం నుంచే ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహం కనపరచారు.మండలంలోని జలదంకి,బి.కె ఆగ్రహారం,చినక్రాక,గట్టుపల్లి,సోమవరప్పాడు,జమ్మలపాళెం,గట్టుపల్లి తదితర గ్రామాలలో ప్రార్థనలు ఘనంగా జరిగాయి.పలువురు హిందూ,క్రైస్తవ సోదరులు ముస్లింలకు ఈసందర్భంగ శుభాకాంక్షలు తెలిపారు.జలదంకిలో జరిగిన ప్రార్థనలలో కలిగిరి సి.ఐ సాంబశివరావు,ఎస్.ఐ వీరేంద్రబాబులతోపాటు పలువురు కానిస్టేబుల్‌లు పాల్గొనడం ప్రత్యేకతను సంతరించుకుంది.

పనులు మరింత వేగవంతం కావాలి

కోవూరు, ఏప్రిల్ 22ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో 17.50 లక్షల నిధులతో మంజూరైన పీపుల్స్ హెల్త్ క్లినిక్ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగంతో కలిసి పనులు చేపడుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ఈ పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిదంగా సకాలంలో ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నేతలు అల్లం రాజా, గ్రామ సర్పంచ్ శ్రీవాణి, తదితరులు ఉన్నారు.

జెడ్పీటీసీకి ఘన సన్మానం

కోవూరు, ఏప్రిల్ 22ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీస్సులతో జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలతను జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశంలో జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల్లో చురుగ్గా పాల్గొని క్రమం తప్పకుండా ప్రజలతో మమేకమవుతున్న శ్రీలతను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహచర జడ్పీటీసీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

భారీ స్థాయిలో మజ్జిగ చలివేంద్రం

కోవూరు, ఏప్రిల్ 22ప్రభాతవార్త : కోవూరులోని ఈద్గా మైదనం ప్రాంగణంలో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షేక్ గౌస్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈద్గాకు వచ్చిన భక్తులతో పాటు ప్రజలు కూడా వందలాది మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఈ రంజాన్ పర్వదినం సందర్భంగా తన దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల గౌస్‌బాషాను ముస్లిం మత పెద్దలు, అసోసియేషన్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

సంగంలో ఘనంగా రంజాన్ వేడుకలు

సంగం ఏప్రిల్ 22 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ప్రార్థనలు అనంతరం పేదలకు ధాన దర్మాలు చేశారు. ముస్లిం సోదరులు ఒకర్ని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. సామరస్యానికి,సహృదయానికి, దాతృత్వానికి కరుణకు నిర్వచనమే రంజాన్ పండుగ అని మత పెద్దలు తెలిపారు.మండలంలోని సిద్ధిపురం,దువ్వూరు,తరుణవాయి ,తలుపూరుపాడు తదితర గ్రామాలలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు నిర్వహించారు.

మాదిగలను విస్మరిస్తే రాజకీయ భవిష్యత్ శూన్యమే

రాపూరు,ఏప్రిల్22ప్రభాతవార్త నియోజకవర్గంలో మాదిగలను విస్మరిస్తే వారు మీ రాజకీయ భవిష్యత్‌ను శూన్యం చేస్తారని వెంకటగిరి నియోజకవర్గం యంఆర్‌పిఎస్ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య అన్నారు. రాపూరులోని మండల పరిషత్ కార్యలయంఆవరణలో ఆయన శనివారం విలేఖర్లతో మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో అతి పెద్ద సామాజిక వర్గంగామాదిగలు వున్నారన్నారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మాత్రం మాదిగలనువిస్మరిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా సామాజిక న్యాయం పాటిస్తూ యంఎల్‌సీఎన్నికలలో సైతం మాదిగలకు ప్రాధన్యత కల్పించారన్నారు. అయితే వెంకటగిరి నియోజకవర్గంలో పెద్ద ఎత్తునవున్న మాదిగలను నేదురుమల్లి విస్మరించడం సరికాదన్నారు. రాపూరు యంపీపీగా వున్న మాదిగ సామాజిక వర్గానికిచెందిన కుమ్మరిగుంట ప్రసన్న కు సంబందించిన కార్యాలయానికి అనుబందంగా వున్న రెస్ట్ రూంకి నేదురుమల్లిఅనుచరులు తాళం వేయించడం సరికాదన్నారు. రాపూరు మండలంలో అతి పెద్ద ఓటు బ్యాంకు మాదిగలది అయినప్పటికిఈ ప్రాంతంలో వున్న నాయకులు మాదిగలను జెండాలు మోసేందుకు,సభలకు వచ్చేందుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారనిఒక్క మాదిగ సోదరుని కూడా సభలలో వేదికపైకి పిలవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనానాయకులు తీరుమార్చుకుని వెంకటగిరి నియోజకవర్గంతో పాటు, రాపూరు మండలంలో కూడా మాదిగలకు సరైనరాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికలలో ఓటు ద్వారా మాదిగలు ఈ నాయకులకుగుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. దళిత మహిళా నాయకురాలు కూనిపోగు సంపూర్ణమ్మ మాట్లాడుతూ యంపీపీ కుమ్మరుగుంట ప్రసన్న మాదిగ కులానికి చెందినది కాబట్టే ఆమె రెస్ట్ రూంకి తాళం వేసి అవమాన పరుస్తున్నారన్నారు.ఈ సమావేశంలో యంఆర్ పిఎస్ నాయకులు మద్దూరు శ్రీనివాసులు,మాతంగి ప్రణయ్,శ్రీను పలువురు నాయకులు వున్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

రాపూరు,ఏప్రిల్22ప్రభాతవార్త ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని శనివారం రాపూరులో ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఇందులో బాగంగా ఉదయం 9 గంటలకు ముస్లింలు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహిస్తూ పెద్ద మసీదు నుండి పెద్ద పీర్లఛావిడీ మీదుగా బజరు వీది గుండా ప్రదర్శనగా ఆగర్తలో వున్న ఈద్గా వద్దకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఒకరికోకరు ఈద్ మూభారక్ చెప్పుకుంటూ ఒకరినోకరు ఆలింగనం చేసుకున్నారు. పలువురు హిందువులుసైతం ముస్లింలకు రంజాన్ ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. పలు పార్టీలకు చెందిన నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు

నంగం ఏప్రిల్ 22 ప్రభాతవార్త సంగం మండలంలోని జెందాదిబ్బ గ్రామంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్నారు.ఈద్గా,దర్గా వద్ద పెద్దఎత్తున ప్రార్థనలు చేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లిం సోదరులు కోలహలంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రంజాన్ పండుగతో కళకళలాడిన మసీదులు, ఈద్గాలు

కావలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త రంజాన్ పండుగ సందర్భంగా శనివారం కావలి ప్రాంతంలోని మసీదులు, ఈద్గాలు కళకళలాడాయి. ముస్లింల సామూహిక ప్రార్థనలతో ఆ ప్రాంతాలు హోరెత్తాయి. హిందూ, ముస్లింలు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదుల ప్రాంతాలు పరిశుభ్రత వాతావరణంలో అలరారాయి. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం మసీదులలో ప్రార్థనలు నిర్వహించారు.

రంజాన్ పర్వదినాన పవిత్ర ప్రార్థనలు



కందుకూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త కందుకూరు డివిజన్‌లో రంజాన్ పండుగను ఘనంగా చేసుకున్నారు.మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.శనివారం కందుకూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మసీదుల్లో ప్రార్థనలు జరిగాయి.వేలాదిమంది ముస్లింలు ఈ కార్యక్రమంలో పాల్గొని నమాజ్ చేశారు. అనంతరం పలుచోట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.రంజాన్‌సందర్భంగా పలువురు రాజకీయనేతలు శుభాకాంక్షలు తెలిపారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ రంజాన్ పర్వదినాన ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నజీర్‌తోట షాది మంజిల్‌లో రంజాన్ ప్రార్థనలు

నెల్లూరు సిటీ,ఏప్రిల్22,ప్రభాతవార్త నెల్లూరు నగరం 9వ డివిజన్ నజీరుతోట షాదీమంజిల్‌లో రంజాన్ పండుగ సందర్భంగా నిర వ్హించిన దువాలోనగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివ్యూటీ మేయర్ ఎండి.ఖలీల్ అహ్మద్,కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్‌కుమార్,వైసీపీ నాయకులు,వంగాల శ్రీనివాసులు రెడ్డి,దొంతాల రఘు,షేక్.అబ్దుల్ సలాం,మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్.సిద్ధిక్ పాల్గొన్నారు.

మంత్రిగారు చిల్లర శేష్టలు మానుకోండి

కందుకూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త మున్సిపల్ శాఖమంత్రి ఆదుమూలపు సురేష్ చిల్లర శేష్టలు మానుకోవాలని నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులుఇంటూరి రాజేష్ అన్నారు.జగన్ మెప్పుకోసం చంద్రబాబు పర్యటన అడ్డుకునే ప్రయత్నం దారుణమ న్నా రు.దళిత మంత్రిగా ఉండి ఈ నాలుగేళ్లలో అమాయకులైన దళిత సోదరులు హత్యగావించబడినా ఏనాడు నోరు మెదపనిసురేష్‌బాబు అధినేత కళ్లలో ఆనందం చూడటానికి,టిక్కెట్టు కోసం చిల్లరశేష్టలు చేస్తున్నారని విమర్శించారు.డాక్టర్ సుధాకర్,మరోడాక్టర్ అచ్చన్న రాష్ట్రంలో పలుచోట్ల దళితులపై దాడుల గురించి జగన్‌రెడ్డి ముందు మంత్రి చొక్కావిప్పి నిరసన తెలిపితే దళితులు శభాష్ అనేవారని అదిచేయని మంత్రి చంద్రబాబు పర్యటనను అడ్డుకుని రాళ్లదాడులు చేయడం ఏమిటని రాజేష్ ప్రశ్నించారు.మంత్రి దళితులకు,తెలుగుదేశం పార్టీ నాయకులకు,రాష్ట్ర ప్రజలకుక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సొంత వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన కారు డ్రైవర్‌ను హత్య చేస్తే ఎందుకు నిలదీయలేకపోయారో సమాధానం చెప్పాలని రాజేష్ డిమాండ్ చేశారు.

బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి

కందుకూరు,ఏప్రిల్22,ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు బెదిరించి ,బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు.శనివారం సాయంత్రం ఆయన విలేకర్లసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి నియోజకవర్గంలో పోలీసులు,రెవెన్యూ వారిని అడ్డంపెట్టుకుని బెదిరించి ప్రజలను మభ్యపెడుతున్నారనినాగేశ్వరరావు ఎద్దేవా చేశారు.పెద్దపవినలో దొంక వెళ్లే రోడ్డును టిడిపి నేతను బూచిచూపి ఆగమేఘాలమీద ఇబ్బంది పెట్టారని అదే మండలకేంద్రమైన లింగసముద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఏకంగా దాత ఇచ్చినభూమిలో అధికారపార్టీ నేతలు ఆక్రమించి బిల్డింగ్ నిర్మిస్తుంటే ఇదే రెవెన్యూ,మండల పరిషత్ అధికారులు చోద్యం చూశారని విమర్శించారు.అలాగే కందుకూరు పట్టణంలో కూడా అధికారపార్టీ నేతలు దందాలు నిర్వహిస్తున్నారనిపలు ఉదాహరణలను ఆయన విలేకర్లకు వివరించారు.స్థానిక ఎమ్మెల్యే అయిన వారికి దోచిపెడుతూ ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెడుతున్నారని ఇక అలా చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.కందుకూరులో అనుమతి లేకుండా లేఔట్లు వేశారని కొన్నిచోట్ల అతిక్రమించి మున్సిపల్ అధికారులు ఎలా అనుమతులిచ్చారే చెప్పాలనిడిమాండ్ చేశారు.పట్టణంలో ఇటువంటివి చాలా చోట్ల ఉన్నాయన్నారు.అలాగే చంద్రబాబు నాయుడు పర్యటన నుఅడ్డుకోవడం జగన్‌రెడ్డి సైకో ఇజానికి నిదర్శనమన్నారు.మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రజలకు ప్రతినిధిగా ఉండాల్సింది పోయి వీధి పోరాటాలకు దిగ విలువను దిగజార్చారని నాగేశ్వరరావు విమర్శించారు.

రంజాన్ సందర్భంగా తోపుడు బండ్లు పంపిణీ. టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం పలువురికి తోపుడు బండ్లు పంపిణీ చేశారు.షేక్.నజీర్‌భాషా,కుందుర్తి లక్ష్మీ,కొచ్చెర్ల వెంకట రమణ,బలరాం,వేపూరి మాలకొండయ్య,పోకూరి శ్రీనివాసులుకు పార్టీ నేతల చేతులుమీదుగా ఆయన తోపుడు బండ్లు అందజేయడం జరిగింది.

భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పొదలకూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి భీమాయోజన, సి.ఎం. సురక్షభీమా యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు జిఎం ఎం బాస్కర్ చక్రవర్తి తెలిపారు.శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కెనరా బ్యాంకు శాఖ ఆద్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా కెనరా బ్యాంకు జిఎం బాస్కర్ చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రదీప్‌కుమార్, ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతు బ్యాంకు ఖాతాలు ఉన్నవారంతా ఈ భీమా పథకాలకు అర్హులని వారుతెలిపారు. జిల్లాలో ఉన్న హై రిస్ క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. పిఎం జీవన్‌జ్యోతి పథ కం కింద 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గలిన వారు సంవత్సరానికి 436 రూపాయాలను చెల్లిస్తే 2 లక్షల రూపాయాలు ఇన్సూరెన్స్ వస్తుందని తెలిపారు. అదే విధంగా పిఎం సురక్షా భీమీ కింద 18 నుం డి 70 సంవత్సరాల లోపు వయస్సు వారు 20 రూపాయాలు చెల్లిస్తే ప్రమాద బీమా 2 లక్షల వరకు వ స్తుందని అన్నారు. ప్రమాదంలో అంగవైకల్యం కలిగిని వారికి కూడా వర్తిస్తుందని అన్నారు.ఈ పథకాలలో నమోదు చేయడానికి ఈనెల 1 నుండి జూన్ 30 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వాహించాలని బ్యాంకర్లకు తెలిపారు. లక్ష్యాలతో సంబంధం లేకుండా జిల్లాలో ఉన్న ఉపాధీ కూలీల ను,ఆటో డ్రైవర్లను,ద్వాక్రా మహిళలను ,కల్లు గీత కార్మికులను,భవన నిర్మాణ కార్మికులను హై రిస్కు ఉన్న రంగాలలో పనిచేస్తున్న వారందరిని ఈ పథకం క్రింద నమోదు చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో పొదలకూరు కెనరాబ్యాంకు మేనేజర్ నాగనాద్,నెల్లూరు రీజనల్ ఆఫీస్ సిబ్బంది, పొదలకూరు బ్యాంకు శాఖ సిబ్బంది,ద్వాక్రామహిళలు పాల్గొన్నారు.

వేసవిలో వినోదం-విజ్ఞానం



బుచ్చి ఏప్రిల్ 22 ప్రభాతవార్త వేసవిలో విద్యార్థులు హాయిగా సరదాగా ఆనందగా గడిపే విదంగా 15 రోజులు శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో క్యాంపు నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ తెలిపారు. మే 7 వ తేది నుండి ఉదయం 8 గంటల నుండి 9.30 వరకు మే నెల 21 వ తేది వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుస్తక పఠనం, చదరంగం, రోజు 10 ఇంగ్లీష్ పదాలు నేర్చుకోవడం, రోజు 3 కి వ్ జ్ పోటీలు, చిత్రలేఖనం, సైన్స్ వర్కింగ్ మెడల్స్ తయారు చేయడం, నేర్పడం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ఫజిల్స్,తెలుగు పద్యాలునేర్చిం చడం జరుగుతుందని పేర్కున్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అందరిపై అల్లాహు అనుగ్రహంకై ప్రత్యేక ప్రార్థన



పొదలకూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త సమాజంలో నివశించే ప్రతి ఒక్కరిపై అల్లాహు అనుగ్రహం ప్రసాదించాలంటు పొదలకూరు పట్టణానికి చెందిన మండల ముస్లిం నాయకుడు ప్రజా ప్రతినిధి అంజాద్‌భాషా ప్ర తే్యక ప్రార్థనలు మతపెద్దల ఆశీర్వాదాలతో నిర వ్హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యవ సాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పొదలకూరులోని ముస్లింల అభివృద్ధికై వారి విజ్ఞప్తి మేరకు కోట్లాది రూపాయాలు షాదిమంజిల్,సిమెంట్ రోడ్డులు, సంక్షేమపథకాల లాంటి వాటికి అడిగిన వెంటనే మంజూరు చేసి ముస్లిం అభివృద్ధి కోసం పాటుపడ్డాడని అల్లాహు ఎదురుగా మంత్రి కాకాణి భవిష్యత్తులో మరెన్ని పథవులు పొందాలని ముస్లిం మతపెద్దల ఆద్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు.ప్రార్థనలు నిర్వహిస్తుంటే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముస్లిం మత పెద్దలను తనకు తన కుటుంబసభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతు మీ అందరి అభ్యున్నతి కోసం ఎంత వరకైనా పోరాడతనాని తన సహాయసహాకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంజాద్‌కు పోన్‌లో వివరించడంతోముస్లిం మతపెద్దలు ప్రార్థన చేస్తున్న ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.ముస్లింల పట్ల మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చూపిస్తున్న ఆదరాభిమానులకు తామందరం రుణపడి ఉంటామని కాకాణి రాజకీయ అభివృద్ధి కోసం మరిన్ని పథవులు ఆయన పొందెందుకు అల్లాహు ఎప్పుడు దీవించాలంటు మతపెద్దలతో ప్రార్థించామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం పెద్దలకు అందరికి సన్మానం చేశారు.అలాగే పవిత్ర రంజాన్ మాసం మొత్తం నియమ నిబంధనలతో ముస్లింల సాంప్రదాయం ప్రకారం ఎంతో మంది రంజాన్ మాసం ప్రారంభం నుండి నేటి వరకు ఉపవాస దీక్ష తీసుకున్న ప్రతి ఒక్కరికి తమ అభినందనలు అంటు అంజాద్ భావోద్వేకంతో మాట్లాడారు.ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులున్నారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బోగోలు మండలంలోని ప్రజలకు,
వార్త యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు,
పాఠకులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
వార్త 27వ వార్షికోత్సవము జరుపుకుంటున్న
శుభ సందర్భముగా మా హృదయ పూర్వక
శుభాకాంక్షలు
మండల రెవిన్యూ కార్యదర్శుల అసోసియేషన్
బోగోలు, బోగోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కావలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు కొత్త శుభవార్త
అత్యుత్తమ ఆధునిక వైద్య సదుపాయాలు కలిగిన ఇంటిగ్రేటెడ్ యూనిట్.
ప్రసూతి & గర్భకోశ, గుండె, ఊపిరితిత్తులు, జ.పి. షుగర్, జీర్ణకోశ సంబంధించిన మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
లైఫ్ కేర్
డా॥ సి.హెచ్. ప్రసాద్ M.D., D.A. FCGP., C Diab Intensive Care Specialist, Anesthatist Emergency Physician
డా॥ ఎ. నరని పద్మ M.B.B.S., D.G.O Gynecologist & Laproscopic Surgeon
లైఫ్ కేర్ హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ
ఒబయ్య హాస్పిటల్ బిల్డింగ్, క్రిస్టియన్ పేట మెయిన్ రోడ్, కావలి.
ఫోన్: 08626-244417, 244411, సెల్: 7287049516

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా
అలుపెరుగని పోరాటం సాగిస్తూ
27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
శుభాకాంక్షలు
యస్. శివకుమార్
ప్రెసిడెంట్: A.P.N.G.O's అసోసియేషన్, కావలి.
ఉద్యోగుల హక్కుల పరిరక్షణ

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా,
ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా, రాష్ట్రాభివృద్ధే ఆశయంగా
అలుపెరుగని పోరాటం సాగిస్తూ,
27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
వార్త తెలుగు జాతీయ దిన పత్రిక
యాజమాన్యానికి, జర్నలిస్ట్‌లకు, సిబ్బందికి
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.
డా॥ ఎన్. ప్రభాకర్ నాయుడు
మాజీ మున్సిపల్ చైర్మన్, కావలి.



వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీరామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు
శాసన సభ్యులు, కావలి.
మేకల సుజాత & శ్రీనివాసులు
మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు, బోగోలు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బోగోలు మండలంలోని ప్రజలకు,
వార్త యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు,
పాఠకులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు,
వార్త 27వ వార్షికోత్సవము జరుపుకుంటున్న
శుభ సందర్భముగా మా హృదయ పూర్వక
శుభాకాంక్షలు
పంచాయితీ కార్యదర్శుల అసోసియేషన్
బోగోలు, బోగోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

గిరిజనులను దుర్భాషలాడిన వైసీపి నాయకులు

కొడవలూరు ఏప్రిల్ 22 ప్రభా త వార్త: కొడవలూరు మండలంలోని గ్రామదత్తంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను స్థానికులు శుక్ర వారం రాత్రి 10 గంటల30 నిమి షాలకు అడ్డుకున్నారు. ఆ సంద ర్భంలో వైసీపీ నాయకులు నోటికొచ్చి నట్లు దుర్భాషలాడుతూ స్థానిక గిరిజ నులపై దాడికి ప్రయత్నించారు. ఈ సమాచారం అందుకున్న స్థానిక పో లీసులు, ఇద్దరిని సమన్వయపరిచారు. శనివారం కొడవలూరు పోలీస్ స్టేషన్లో గ్రామస్తులందరు కలసి, గ్రావెల్ అక్ర మ రవాణాపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మా ట్లాడుతూ జనసేన కార్యకర్తలతో జనసేనపార్టీ గ్రావెల్ అక్రమ తవ్వ కాలను ప్రశ్నించడం చూచి గ్రామ స్తు లకు ధైర్యంగా గ్రావెల్ రవాణాను నిలి పాము అని అన్నారు. అంతేకాక వైసీపీ నాయకులు యానాదులు మీకెందుకురా... అంతా పొగరు అని ఆడోళ్ళు ఉన్నారని చూడకుండా బూతులు తిట్టిపోశారు అని తెలిపారు. అనంతరం మేము చల్లా యానా దుల మే, మమ్మల్ని చంపి, మా శవాల మీ ద ఈ గ్రావెల్ తీసుకొని పోండి అని మేము మొండిగా నిలబడ్డాము అని తెలిపారు.ఈ విషయంలో న్యాయ పరంగా జనసేన పార్టీ అండగా ఉం టుందని, మీరు పార్టీకి మద్దతుగా ఉం డాలని జనసేన నాయకులు గునుకుల కిషోర్, బద్దెపూడి సుధీర్ కోరారు అ ని తెలియజేశారు. ఇదే విషయాని పై జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ జ నసేన పార్టీ తరఫన అండగా గిరిజన లకు నిలబడతామని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ దత్తం గిరిజనలు పాల్గొన్నారు.

27,28న గంగమ్మతల్లి ఉత్సవాలు

వలేటివారిపాలెం మార్చి 22, ప్రభాతవార్త వలేటివారిపాలెం సమీపంలోని గంగబీడులో గల గంగమ్మతల్లి ఉత్స వాలును ఈ నెల 27,28తేదీలలో నిర్వహించనున్నారు.27వతేదీన పాలపొంగళ్లు, 28వతేదీన మొక్కుబడుల చెల్లింపు తదితర కార్యక్రమాల ఏర్పాటు చేశారు.ఈ ఉత్స వాలలో భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పలువురు భక్తులు కోరుతున్నారు

మాలకొండ ఆదాయం రూ.9.68లక్షలు

వలేటివారిపాలెం మార్చి 22, ప్రభా తవార్త మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భ క్తులు సందర్శించి పూజా కార్యక్ర మా లు నిర్వహించారు. తద్వారా సా్వ మివారికి రూ.9,68,242లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్ర ధాన అర్చకులు గౌరీశంకర్, నరసిం హాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వా మివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,300లు, కుంకుమార్చన పూ జల ద్వారారూ.28 ,400లు, తల నీలాలు టిక్కెట్లు వలన రూ.34,125లు,వాహనపూజల వల న రూ.3,300లు, ప్రత్యేక దర్శనం రూ. 2,00,300లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ. 1,860లు,రూముల అద్దెలు రూ .25,960లు,కవర్లు అమ్మకం వలన రూ. 5,550లు,అన్నదానం నిమిత్తం రూ. 4,49,532లు లడ్డుప్రసాదం అ మ్మకాల వలన రూ.1,79,165 లు,వి రాళాలువలన రూ.33,050లు చొ ప్పున స్వామి వారికి భక్తులు సమ ర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీని వా సరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

చంద్రబాబునాయుడు కాన్వాయిపై రాళ్లదాడిని ఖడించిన బొల్లినేని

కలిగిరి, ఏప్రేల్22ప్రభాతవార్త:మాజీ ముక్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఐన నారాచంద్రబాబు కా న్వాయిపై వైసిపి నేతలు చేయించిన దాడి సబ్యసమాజం తలదించు కు నేలా ఉందని తెలుగుదేశంపార్టీ ఉద యగిరి నియోజక ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆరోపించారు. శనివారం బొల్లినేని కలిగిరి క్యాంపు కా ర్యాలయంలో టిడిపి నేతలతో కలసి విలేఖర్ల సమావేశాం ఏర్పాటు చేశా రు.ఈ సందర్బంగా ఆయన విలేఖ ర్లతో మాట్లాడుతూ దేశరాజకీయాల్లోనే ప్రత్యేక స్థానం సంపాదించి ప్రతిపక్షనాయకుని హోదాలో ప్రకాశం ఇల్లాలో పర్యటిస్తున్న చంద్ర బాబు కాన్వాయిపై వైసిపి నేతలు రాళదాడిచే యడం సిగ్గుచేటన్నారు.ఒక ప్రతిప క్షనేతకే ఈరాష్టంలో స్వేచ్చగా తిరగ లేకుంటే ఇక సామాన్య ప్రజలపరిస్తితి ఎలా ఉందో ప్రజలు ఇప్పటికైనా ఆ లోసించాలన్నారు.ఈ రాష్ట్రంలో వై సిఎ నేల దౌర్జన్యాలు మితిమీరి పోతు న్నాయన్నారు. జగన్‌రెడ్డిపాలనలో శాంతి బద్రతలు లేకుండా పోయా యన్నారు.ప్రకాశం జిల్లా యఎర్ర గొండపాళెంలో టిడిపిఅది నేతకా ర్యాయపై జరిగిన దాడిప్రతిఒక్కరూ ఖండించాలన్నా రు.వైసిపి మంత్రులు, యంఎల్ఏలు జగన్న చూసి పెట్రేగి పోతు న్నారన్నారు.చంద్రబా బు పర్యటనలో ఇలాం టివి జరగతాయని డిజిపికి, ప్రకాశం జిల్లా యస్పీకి పిర్యా దు చేసినా బా బుకు రక్షణకల్పిం చ డంలో పోలీసులు విఫలమైరన్నా రు. ఇలాంటి సంఘట నలు పట్ల టిడిపి భయపడదన్నారు.రాబోయే ఎన్నికల్లో టిడిపి సత్తా ఏమిటో చూపిస్తుంద న్నారు.ఈ కార్య క్రమంలోమండల పార్టీ అధ్యక్షులు బిజ్జంక్రిష్ణారెడ్డి ,ప్ర దాన కార్యదర్సికాకు మహేష్,క్లష్టర్ ఇ న్చార్జీ చీమల తాత య్యకల్లూరి చంద్ర మౌళి, చా గంటి జైరామిరుడ్డి,పివి. సుబ్బారావు,బొగ్గవరపు వేణు, పూ సాల వెంగప నాయుడు పాల్గొన్నారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్22ప్రభాతవార్త: ఆత్మకూరులోని ఈద్గా వద్ద శని వారం స్థానిక మైనార్టీ సోదరులతో , ఇతర నాయకులతో కలసి ఆ త్మకూరు ఎమ్మె ల్యే మేకపాటి విక్ర మ్‌రెడ్డి ఈదు లఫితర్ నమాజులో పాల్గొన్నారు. ఈసందర్భంగా ని యోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్ అ నంతరం ముస్లిం సోదరులతో ఆలిం గనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి పట్టణ కన్వీనర్ అ ల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతా ప్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు డాక్ట ర్ కోదూరు శ్రావ ణ్‌కుమార్, సర్దార్, మైనార్టీ నాయ కులు ముజ్జు, రహీం, జమీర్, ఎఎంసి మాజీ చైర్మన్ ఇం దూరు వెంకటరమణారెడ్డి, పలువురు కౌన్సిలర్లు,వైసిపి నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న దివి సోదరులు

వలేటివారిపాలెం మార్చి 22, ప్రభాతవార్త మం డలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం దివి సోద రులు సందరి శ్ంచారు.కందుకూరు మాజీ శాసన సభ్యులు మరియు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరామ్ మరియు ఆయన సోదరుడు వలేటివారిపాలెం మాజీ సర్పంచ్ దివి తిరుపతినాయుడులు స్వామివారికి ప్రత్యేక పూజలు వచ్చారు.ఆలయ పూజారి ఎం.గౌరిశంకర్ దివి సోదరులుకు తీర్థప్రసాదాలు అందచేశారు.అదే విధంగా వలేటివారిపాలెం సమీపంలోని శ్రీ ఆంజనేయులుస్వామివారినిసైతం సందరి శ్ంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాదపురం సర ్పంచ్ నాగేశ్వరరావు, మాలకొండ తెదేపా నేత కామినేని శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త జాతీయ దిన పత్రిక
27వ వార్షికోత్సవము జరుపుకుంటున్న
శుభ సందర్భముగా వార్త యాజమాన్యానికి,
సిబ్బందికి, జర్నలిస్ట్ మిత్రులకు
హృదయ పూర్వక శుభాకాంక్షలు
శ్రీరామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు
శాసన సభ్యులు, కావలి.
శ్రీ బీదా మస్తాన్ రావు గారు
శాసన సభ్యులు
సురే శ్రీనివాసులు రెడ్డి
వైయస్ఆర్‌సిపి నాయకులు
సురే జయశ్రీ
మాజీ యంపిటిసి సభ్యురాలు
గౌరవరం, కావలి మండలం.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా
అలుపెరుగని పోరాటం సాగిస్తున్న వార్త జాతీయ దిన పత్రిక
27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భముగా
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ మిత్రులకు
మా హృదయ పూర్వక శుభాకాంక్షలతో...
I. వెంకటేశ్వర్లు D.E.E
R.W.S. సబ్ డివిజన్, కావలి.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా
అలుపెరుగని పోరాటం సాగిస్తూ
27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
శుభాకాంక్షలు
యస్. మల్లి, అడ్వకేట్
దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు
రామస్వామి పాళెం, విశ్వనాధరావు పేట, బోగోలు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వార్త
GOVERNMENT POLYTECHNIC
KAVALI
With Best Wishes
Dr. A. SUSHIL KUMAR PRIYA
Principal

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా
అలుపెరుగని పోరాటం సాగిస్తూ 27వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
వార్త యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
శుభాకాంక్షలు
రసపుత్ర నాగ శంకర్ సింగ్
AE., పంచాయితీ రాజ్, కావలి మండలం

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గొట్టి పాటికొండప నాయుడు
నల్లారు రోశయ్య
నల్లారు వెంకట రమేష్
మాల్యాద్రి లక్ష్మి నరసింహ వైట్ హౌస్ లాడ్జి ఎ/సి
ఆర్‌యస్‌ఆర్ కళ్యాణ మండపం ఎదురుగా, శాంతినగర్, కావలి. ఫోన్: 08626-241144, సెల్ 9440293567, 9848515196

వార్త తెలుగు జాతీయ దినపత్రిక కు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
స్వచ్ఛతకు! నాణ్యతకు!! ఆరోగ్యానికి!!!
N.D.M.P.M.A.C.U. LTD. NELLORE. A.P.
విజయ
MILK CAKE
పాలు,
పాల పదార్థములు
ప్రజల ఆదరణ
పొందినవి
కొండ్రెడ్డి రంగారెడ్డి
చైర్మన్
కృష్ణ మోహన్
యం.డి.
విజయవారి మిల్క్ కేక్స్ లభించును
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్
వెంకటేశ్వరపురం, నెల్లూరు.
ఫోన్: 08622-258328, సెల్: 94402 79362

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
HOTEL YESH PARK
Beside R.T.C. Bus Stand, Nellore.